keratam.in www.digital.keratam.in

కెరటం

ఆదివారం, 12 మార్చి 2023 పేజీలు 08

“కృషి వుంటే మనుషులు ఋషులవుతారు.. మహా పురుషులవుతారు..” అంటూ ఓ సినీకవి కలం నుంచి జాలువారిన ఈ పదాలను ఆ యువకుడు నిజం చేశాడు.. పట్టుదల, కార్యదీక్షతో ముందుకు సాగితే కాదేదీ అసాధ్యం అని నిరూపించాడు.. ఓ సాధారణ ఉద్యోగిలా నెల జీతంతో  పని చేస్తూనే తన మస్తిష్కంలో నాటుకుపోయిన సుందర స్వప్నం కోసం అహర్నిశలు శ్రమించాడు.. ఎట్టకేలకు తను కన్న కలలను సాకారం చేసుకుని అసాధ్యుడిలా నిలిచాడు.. నాడు కుటుంబ పరిస్థితుల్లో ఓ ఉద్యోగిలా పని చేసిన ఆయన ఇప్పుడు వందల మందికి సీఈఓగా ఉన్నాడు. ఇంతకీ అతను సాకారం స్వప్నం ఏంటనేగా సందేహం..? అతను పట్టుబట్టి నిజం చేసుకున్న స్వప్నం సాధారణమైందేమి కాదు.! కార్పొరేట్ కంపెనీలను సైతం ‘ఢీ’కొడుతూ టిజోలా పేరుతో ఫుడ్ డెలివరీ వ్యవస్థని నెలకొల్పిన అసాధారణ స్వప్నం. ఒక్కడిగా ఆరంభించిన ఈ స్వప్నాన్ని నేడు వందలాది మందికి జీవనోపాధిని కల్పించే కల్పతరువులా మార్చాడు. తనలాగా బిజినెస్ రంగంలో ఎదగాలనుకున్న ఎందరో ఔత్సాహికులకు ఫ్రాంచైజీ లు ఇచ్చి తన వ్యాపారంలో భాగస్వామ్యులను చేస్తూ వారి కలలకు కార్యరూపం దాలుస్తున్నారు మన సురేష్ బలుసు. వ్యవసాయ కుటుంబంలో పుట్టి... కార్పొరేట్ రంగంలో ప్రత్యేక ముద్ర వేసేందుకు అడుగులు వేస్తున్న ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లికి చెందిన బలుసు సురేష్‌పై కెరటం ప్రత్యేక కథనం...



శామ్, మార్చి 11(కెరటం ప్రతినిధి)



## ఓ స్వతంత్ర వ్యవస్థనే స్థాపించిన సామాన్యుడు

# అసాధ్యుడు సురేష్

### కార్పొరేట్ దిగ్గజాలను ‘ఢీ’కొట్టిన ఆత్మవిస్వాసం

- ఐదంకెల జీతం వదిలి.. సొంత బిజినెస్ వైపు అడుగులు...
- “టిజోలా” పేరుతో ఫుడ్ డెలివరీ సంస్థను నెలకొల్పిన యువకుడు
- 14 ఫ్రాంచైజీలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో సేవలు
- నాడు ఉద్యోగిగా అతనొక్కడే.. నేడు 2 వందల మందికి ఆయనో సీఈఓ
- ఏడాదిలో 3 కోట్లకు పైగా వ్యాపారం
- నిరంతరం శ్రమిస్తూ స్వప్నాన్ని నెరవేర్చుకున్న బలుసు సురేష్
- స్థాపించిన అనతికాలంలోనే 60 వేల మండి కస్టమర్లకు సేవలు
- కృషికి తగ్గ ఫలితంగా సురేష్‌కు దక్కిన ఆవార్డులు, సత్కారాలు..









## ఉద్యోగం వదిలి... యజమానిగా ఎదిగి...

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామానికి చెందిన బలుసు వెంకట సుబ్బారావు, సుధారాణి దంపతుల ఇద్దరు సంతానంలో చిన్న కుమారుడు బలుసు సురేష్. పెద్దకుమారుడు వ్యవసాయం చేస్తూ కుటుంబానికి బాసటగా నిలుస్తున్నాడు. సురేష్ తన 9వ ఏటనే తండ్రిని కోల్పోయాడు. దీంతో సురేష్ చదువు ఎక్కడ ఫీజు తక్కువ ఉంటే అక్కడే కొనసాగింది. ఏడో తరగతి వరకు స్వగ్రామం సుర్దేపల్లి ప్రభుత్వ పాఠశాలలో సాగింది. ఆ తర్వాత పదో తరగతి ప్రయివేటు పాఠశాలలో, కోదాడలో ఇంటర్ పూర్తి చేసి, ఇంజనీరింగ్‌ను భద్రాచలంలో పూర్తి చేశారు. చదువు పూర్తిచేసుకున్న తర్వాత ఆరేండ్ల పాటు ప్రయివేటు వివిధ రంగాల్లో ఉద్యోగాలు చేశారు. సాఫ్ట్ వేర్ కొలువులో ఐదంకెల జీతం వస్తున్నా... తన ఆలోచన మొత్తం స్వంతంగా వ్యాపారం చేయాలనే ఉండేది. అలా తన ఆలోచనలకు పదును పెట్టి నలుగురికి అన్నం పెట్టే అవకాశం ఉన్న హెూటల్ రంగాన్ని ఎంచుకున్నాడు. అనుకున్నదే తడవుగా ఏఎఫ్ఎసీ అనే హెూటల్‌ను దాదాపు రూ.4లక్షల వ్యయంతో నేలకొండపల్లిలో స్థాపించాడు. స్థాపించిన అనతికాలంలోనే మంచి ఆదరణ పొందింది. ఏఎఫ్ఎసీ హెూటల్‌ను స్థాపించి మంచి ఫాంలో దూసుకుపోతున్న సురేష్‌కు కోవిడ్ మహమ్మారితో సవాలు ఎదురైంది. లాక్‌డౌన్ మూలంగా తన హెూటల్ మూతపడిరది. అటు ఉన్న ఉద్యోగం వదులుకుని.. ఇటు హెూటల్ కూడా మూతపడడంతో సురేష్‌కు పెద్ద పరీక్షగా మారింది. ఈ తరుణంలోనే ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్‌కు అంకురార్పణ జరిగింది. ఒక మొబైల్ యాప్ తయారు చేసి. చుట్టుపక్కల ఉన్న సుమారు 20 గ్రామాలకు తనే స్వయంగా డోర్ డెలివరీ చేసి..వ్యాపారంలో మెళకువలు నేర్చుకున్నాడు. మూడు నెలల్లోనే దాదాపు 5వేల డెలివరీలు చేసి ఔరా అనిపించాడు.



## లాక్‌డౌన్‌లో 'టిజోలా'కు అంకురార్పణ....

తన యాప్‌ని వివిధ ప్రాంతాల్లో విస్తరించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాడు. ఒకటి, రెండు ప్రాంతాల్లో ప్రారంభం అయి, వ్యాపారం వృద్ధి చెందే దశలో కోవిడ్ మరోమారి విస్తరించింది. రెండో లాక్‌డౌన్ రూపంలో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. చాలా మంది హెూటల్ నిర్వాహ కులు నష్టపోయారు. దీంతో పట్టణాలు, నగరాలకే పరిమితం అయిన ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీని చిన్న పట్టణాలు, గ్రామాలకు విస్తరించాలి అనే ఉద్దేశంతో టిజోలా ఫుడ్ డెలివరీ యాప్ ను తయారు చేయించాడు. లాక్‌డౌన్ మూలంగా బయటకు వెళ్ళే అవకాశం లేకపోవడంతో దాదాపు కొన్ని వందల యాప్‌లను స్టడీ చేసి తనకు నచ్చిన విధంగా యాప్‌ను డెవలప్ చేయించాడు. అందుకు రూ.1.40 లక్షలు ఓ సంస్థకు చెల్లించగా వారు పూర్తి స్థాయిలో యాప్ అందించలేక చేతులెత్తారు. ఉన్న కొద్ది నగదుతో సహా విలువైన సమయం వృధా అయింది. ఉన్న డబ్బులు పోగోట్టుకుని చేతిలో పనిలేక పెను సవాలు ఎదురైంది. అయినప్పటికీ క్రుంగిపోకుండా తను అనుకున్న లక్ష్యం వైపు అడుగులు వేసి అమ్మ దీవెన, అన్నయ్య ప్రోత్సాహంతో టిజోలా యాప్‌ను ప్రారంబించి జూన్ 06, 2021న మొదటి ఆర్డర్‌ను సాధించాడు. ఇప్పుడు అది ఏ స్థాయికి చేరిందంటే... ఇప్పటి వరకు దాదాపు 1,60,00 ఆర్డర్లు పూర్తి చేసింది. సుమారు 60 వేల మంది వరకు ప్రస్తుతం యాప్ వాడుతున్నారు. 160 మందికి పైగా డెలివరీ బాయ్స్ ఉపాధి పొందారు. ప్రస్తుతం కోదాడ, నందిగామ, సూర్యాపేట, జహీరాబాద్, నేలకొండపల్లి, నూజివీడు, సదాశివపేట సహా 14 ప్రాంతాల్లో యాప్ సేవలు అందిస్తున్నారు. అంతే కాక స్థాపించిన అనతికాలంలో తెలంగాణ 50వేల మార్కు దాటిన మొదటి యాప్ కావడం విశేషం. త్వరలో శాద్ నగర్ , జగ్గయ్యపేట సహా పలు ప్రాంతాల్లో శాఖలను ప్రారంభించనున్నారు.

## బలుసు సురేష్‌కి అవార్డులే మణిమకుటం..

సాధించాలనే పట్టుదల ఉంటే, ఎన్ని కష్టాలు ఎదురైనా అద్భుతాలు చేయవచ్చని నిరూపించాడు బలుసు సురేష్. తను ఉద్యోగం చేయడం కాకుండా, ఒక కంపెనీ ప్రారంభించి పదిమందికి ఉపాధి కల్పించాలనే కసితో ముందుకు వెళ్తూ కొద్ది నెలల్లోనే హేళన చేసిన వారి నుండి సైతం ప్రశంసలు అందు కుంటు న్నారు. సంస్థ ప్రారం భ దశ లోనే చంద మామ ఫౌండేషన్ స్థాపించి, దాని ద్వారా పలు సేవా కార్యక్ర మాలు చేస్తూ అందరికీ ఆద ర్శంగా నిలు స్తున్నాడు. అందుకే ఆయనకు అవార్డు లు వచ్చి చేరాయి. ఇండియా మోస్ట్ ప్రోమిసింగ్‌కు అంద్రఫ్ఫుడ్ రిలేటెడ్ కంపెనీస్ 2021 అవార్డు, డైనమిక్ స్టార్టప్ ఆఫ్ - ఇండియా అవార్డు, బెస్ట్ ఫ్రాంచైజ్ స్టార్టప్ ఆఫ్ ది ఇయర్ 2021, బెస్ట్ ఎమర్జింగ్ ఫుడ్ డెలివరీ ఆఫ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి అవార్డులు వచ్చి చేరాయి.

## సేవా చేయాలన్న సంకల్పంతో చందమామ ఫౌండేషన్‌ను ఏర్పాటు...

నలుగురికి అన్నం పెట్టాలన్న సంకల్పంతో చందమామ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి ఎంతో మందికి ఆకలి తీరుస్తున్నారు బలుసు సురేష్. లాక్‌డౌన్ సమయంలో దాదాపు 20,000 పార్శిళ్లు కరోనా రోగులకు ఉచితంగా తమ ఇళ్ల వద్దకు అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నాడు. అంతేకాక వివిధ ఫౌండేషన్ల సహకారంతో అత్యవసరం అయిన వారికి ఆక్సిజన్ మిషన్లు అందించి విశిష్ట సేవలు అందజేశారు. అంతేకాదు ఆయా ఫంక్షన్లలో మిగిలిన ఆహారాన్ని తమ ఉద్యోగుల సహకారంతో సమీప ఆనాధ శరణాలయాల్లో అందజేస్తూ మానవత్వాన్ని చాటుకుంటు న్నాడు మన బలుసు సురేష్. వీరి సేవలకు గుర్తింపుగా విజయవాడ ప్రజా వైద్యశాల నుండి కరోన వారి యర్ అవార్డు అందజే శారు. పదో తరగతితో లక్షల్లో జీతం వస్తున్నా , దాన్ని వదిలి స్వంత కంపెని పెట్టి, నేడు కోట్ల రూపాయలతో సేవా కార్యక్రమాలు చేస్తున్న కోటి గ్రూప్ చైర్మెన్ సరిపల్లి కోటిరెడ్డి స్ఫూర్తి తో సేవా కార్యక్రమాలు నిర్వహిసున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని ప్రతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.



## మనం చేసే వృత్తిని ప్రేమించాలి...



చాలా మందిలో డెలివరీ బాయ్స్ అంటే ఎంతో చులకన భావన ఉంటుంది. కానీ అర్ధరాత్రి కూడా ఆకలి తీర్చేది ఒక్క డెలివరీ బాయ్ మాత్రమే. అందుకే ఈ వృత్తి పట్ల ప్రజల్లో ఉన్న భావన పోవాలి. అందుకే సంస్థ లో పనిచేసే అన్నీ స్థాయిల ఉద్యోగులు కచ్చితంగా డెలివరీలు అందిం చాలనే నిభంధన పెట్టాం. మనం చేసే పనిని ప్రేమిస్తే ఫలితం కచ్చితంగా అద్భుతం గానే ఉంటుంది. ప్రతి మనిషిని నడిపించే ఒక శక్తి కచ్చితంగా ఉంటుంది. దాన్ని తెలుసుకుని సరైన మార్గంలో పెడితే ప్రతి ఒక్కరూ తప్పక విజయం సాధిస్తారు . భవిష్యత్తులో మా టిజోలా కంపెనీని అన్ని నగరాల్లో విస్తరించాలన్నదే లక్ష్యం. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ... ఆకలితో ఉన్న నలుగురికి అన్నం అందించే గొప్ప కార్యాన్ని నిర్వర్తిస్తున్నామన్న సంతోషం ఉంది. భవిష్యత్తులో మరిన్ని నగరాలకు విస్తరిస్తాం. మా వద్ద పనిచేసే ప్రతి ఒక్కరూ సంస్థలో భాగస్వాములే. ఫుడ్ డెలివరీ లో మహిళలకు సైతం నెలవారీ జీతాలు చెల్లించి ఉపాధి కల్పించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం.

- బలుసు సురేష్, టిజోలా కంపెనీ అధినేత